ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.06.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు. విశాఖపట్నంలో ఈరోజు జరిగే కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ వేడుకకు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

2. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించలేమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు..

3. వీధి కుక్కల దాడికి సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను ఈరోజు లోగా ఖచ్చితంగా పాటించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ - అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలను, సంస్థలను ఆదేశించింది.

4. ఆపరేషన్ అమిస్తాద్ పేరిట వెనిజులాలో సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు వెనిజులాలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.

**PREZ - ANDHRA PRADESH**

రెండు రోజుల ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ మధ్యాహ్నం విశాఖపట్టణం చేరుకుంటారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ వేడుకకు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరై డిగ్రీ , పీజీ పూర్తి చేసిన 373 మంది విద్యార్థులకు పట్టాలు

ప్రదానం చేస్తారు.  రేపు అనంతపురంలోని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్నాతకోత్సవ వేడుకలో రాష్ట్రపతి పాల్గొంటారు.

**NSD**

**CHOUHAN - KHET BACHAO**

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించలేమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. హర్యానాలోని హిసార్‌లో ఈరోజు జరిగిన 'ఖేత్ బచావో అభియాన్' ముగింపు సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి...  నేల స్వభావం, దానికి ఏ మోతాదులో ఎరువులు అవసరమవుతాయి అనే పూర్తి సమాచారాన్ని అందించే ఒక మొబైల్ యాప్‌ను రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. భూసారాన్ని కాపాడుకోవడం కోసం రైతులు తమ పొలాల్లో రసాయన ఎరువులు, కీటకనాశనులను సమాన పద్ధతిలో వాడాలని, అలాగే సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని మంత్రి సూచించారు.

**బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి**

ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గితే, దాని వల్ల కలిగే నష్టాన్ని ఎలా ఎదుర్కోవాలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూస్తోందని పేర్కొన్నారు. భారత వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో, ఆహార ధాన్యాల నిల్వలను సమృద్ధిగా ఉంచడంలో హర్యానా రైతులు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా చౌహాన్ కొనియాడారు.

**NSD**

**PETROLEUM - WITHDRAW RESTRICTIONS**

పెట్రోల్, డీజిల్ విక్రయాలపై విధించిన తాత్కాలిక నియంత్రణలను రేపటి నుండి పూర్తిగా ఎత్తివేస్తూ కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు భారీగా పెరిగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దేశీయ రిటైల్ ధరలను స్థిరంగా ఉంచి సామాన్య వినియోగదారులను కాపాడింది. అయితే దీనివల్ల సాధారణ రిటైల్ ధరలకు, పరిశ్రమలు కొనే బల్క్ ధరలకు మధ్య పెద్ద వ్యత్యాసం ఏర్పడింది. ఈ ధరల తేడాను ఆసరాగా చేసుకుని జరిగే అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్,

నిల్వలను అరికట్టడానికి ప్రభుత్వం ఈనెల 12వ తేదీన కొన్ని తాత్కాలిక ఆంక్షలను విధించింది. ఇందులో భాగంగా రిటైల్ బంకుల్లో ఒక వాహనానికి లేదా ఒక వినియోగదారునికి రోజుకు గరిష్టంగా 200 లీటర్ల డీజిల్‌ను మాత్రమే పరిమితం చేశారు. ఈ నియంత్రణలు దేశవ్యాప్తంగా సామాన్యులకు ఇంధన కొరత లేకుండా చేయడంలో, పంపిణీని క్రమబద్ధీకరించడంలో విజయవంతంగా తోడ్పడ్డాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా పరిస్థితి పూర్తిగా మెరుగుపడి, సరఫరా వ్యవస్థ మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఇంధన నిల్వలను సమీక్షించిన ప్రభుత్వం, ఇకపై ఈ తాత్కాలిక నియంత్రణలు కొనసాగించాల్సిన అవసరం లేదని భావించి వీటిని పూర్తిగా ఉపసంహరించుకుంది.

**NSD**

**BIRLA - PARLIAMENTARISM DAY**

అంతర్జాతీయ పార్లమెంటరిజం దినోత్సవం సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రజాప్రతినిధులకు, ప్రపంచ ప్రజాస్వామ్య సంస్థలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ - ప్రజల ఆకాంక్షలు, హక్కులకు అత్యున్నత ప్రతీక అని, దేశ భవిష్యత్తును నిర్ణయించే వేదికని అన్నారు. భారతదేశంలో పార్లమెంట్ జాతీయ సమగ్రతకు, రాజ్యాంగ విలువులకు అద్దం పడుతుందని, ఇక్కడ ప్రతి పౌరుడి మాటకు స్థానం ఉంటుందని అన్నారు. ప్రస్తుత యుగంలో చట్టాలు చేయడంతో పాటు ప్రభుత్వ జవాబుదారీతనాన్ని నిర్ధారించడం, ప్రజాప్రయోజనాలపై చర్చించడం పార్లమెంట్ ముఖ్య బాధ్యతలని ఓం బిర్లా చెప్పారు. ఈ దినోత్సవం చర్చలు, పారదర్శకతను బలోపేతం చేసేందుకు ఒక మంచి అవకాశమని పేర్కొన్నారు.

**NSD**

**GOVT-SC-STRAY DOGS**

వీధి కుక్కల దాడికి సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను ఈరోజు లోగా ఖచ్చితంగా పాటించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ - అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలను, సంస్థలను ఆదేశించింది. ప్రజల భద్రతను మెరుగుపరచడం, కుక్కల నుండి దాడులను అరికట్టడం, న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయడం కోసం అధికారులు చర్యలను ముమ్మరం చేశారు. నిర్ణీత గడువులోగా ఈ మార్గదర్శకాలు అమలు జరిగేలా చూడాలని

సంబంధిత శాఖలను కోరారు. ముఖ్యంగా ప్రతిరోజు ప్రభుత్వ ప్రాంగణాలకు వచ్చే రోగులు, పిల్లల రక్షణ కోసం, ఈ బహిరంగ ప్రదేశాలను సురక్షితంగా మార్చాలనే ఉద్దేశంతో గత ఏడాది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ తాజా ఆదేశాలను జారీ చేసింది.

**NSD**

**REV. GREECE- UPI**

గ్రీస్‌కు చెందిన 'యూరోబ్యాంక్', ఎన్‌పీసీఐ భాగస్వామ్యంతో గ్రీస్ నుండి భారతదేశానికి నగదు బదిలీల కోసం యూపీఐ ఆధారిత సేవలను ప్రారంభించింది. భారత డిజిటల్ చెల్లింపుల అంతర్జాతీయ విస్తరణలో ఇది కీలక మైలురాయి అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హర్షం వ్యక్తం చేశారు. దీనివల్ల కస్టమర్లు చాలా తక్కువ ఖర్చుతో సురక్షితంగా, క్షణాల్లో నగదును బదిలీ చేసుకోవచ్చని తెలిపారు. సాంకేతికత ద్వారా సరిహద్దులు దాటిన సంబంధాలను బలోపేతం చేయాలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్‌కు యూపీఐ గ్లోబల్ గుర్తింపే నిదర్శనమన్నారు.

**NSD**

**WORLD LEADERS-PAK AIRSTRIKES**

ఆఫ్ఘనిస్తాన్‌లోని పక్తియా, పక్తికా, కునార్ ప్రాంతాలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన వైమానిక దాడులను పలువురు ప్రపంచ దేశాల నాయకులు, అంతర్జాతీయ సమాజం తీవ్రంగా ఖండించాయి. మహిళలు, పిల్లలతో సహా అనేకమంది పౌరులు ఈ దాడుల్లో మరణించడం, గాయపడటంపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఈనెల 28 రాత్రి జరిగిన ఈ వైమానిక దాడుల్లో 36 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, 163 మంది గాయపడ్డారని, నివాస గృహాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని తాలిబాన్ ఉప ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ వెల్లడించిన నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం స్పందించింది.

ఈ హింసాకాండపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శత్రుత్వానికి తక్షణమే ముగింపు పలకాలని పిలుపునిచ్చిన ఆయన, పౌరులను రక్షించాలని ఇరుపక్షాలను కోరారు.

యూరోపియన్ యూనియన్ స్పందిస్తూ... ఉద్రిక్తతలను వెంటనే తగ్గించుకోవాలని, సంయమనం పాటించాలని కోరింది. అంతర్జాతీయ మానవతా చట్టాలను ఎల్లప్పుడూ గౌరవించాలని, ప్రజల రక్షణను నిర్ధారించాల్సిన అవసరం ఉందని ఈయూ స్పష్టం చేసింది.

**NSD**

**ICG RESCUE OPERATION**

మంగళూరు తీరంలో చేపట్టిన సముద్ర శోధన , సహాయక చర్యల్లో భాగంగా ప్రమాదంలో చిక్కుకున్న 'మంజు మాత ' అనే భారతీయ మత్స్యకార పడవ నుండి ఆరుగురు మత్స్యకారులను భారత తీరరక్షక దళం నౌక 'సచేత్' విజయవంతంగా రక్షించింది. నిన్న సముద్రం అల్లకల్లోలంగా ఉండటం వల్ల మంజు మాత పడవ అడుగుభాగం దెబ్బతిని , అందులోకి నీరు చేరిందని ఐసీజీ సామాజిక మాధ్యమ వేదికగా తెలిపింది. రక్షించిన మత్స్యకారులకు అవసరమైన సహాయం అందించి , స్థానిక అధికారులకు అప్పగించడా నికి న్యూ మంగళూరుకు తీసుకువస్తున్నట్లు ఐసీజీ స్పష్టం చేసింది.

**NSD**

**OPERATION AMISTAD**

భూకంప ప్రభావిత వెనిజులాలో భారత్ మానవతా దృక్పథాన్ని మరింత వేగవంతం చేసింది. భూకంప బాధితులకు ఊరటనిచ్చేలా వెనిజులాలో ఆపరేషన్ అమిస్తాద్ పేరిట సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు వెనిజులాలోని భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమంలో తెలిపింది. అంతకుముందు, ఈ ఆపరేషన్‌లో భాగంగా భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించడానికి ఒక ఫీల్డ్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... వెనిజులాలోని ఆపరేషన్ అమిస్తాద్ కింద ఆర్మీ ఫీల్డ్ హాస్పిటల్ భూకంప బాధితులకు అండగా నిలుస్తూ సేవలు అందిస్తోందని పేర్కొన్నారు.

**NSD**

## PREZ AP VISIT:

President Droupadi Murmu will be on a two-day visit to Andhra Pradesh from today. During the visit, she will attend the first convocation ceremonies of the Central Tribal University of Andhra Pradesh and the

Central University of Andhra Pradesh. The President will grace the maiden convocation of the Central Tribal University of Andhra Pradesh in Visakhapatnam today. Degrees will be awarded to 373 students who completed their undergraduate and postgraduate programmes between the 2020 and 2025-26 academic years.

**SHUKLA DP-I 30.06.2026**

**BIRLA - PARLIAMENTARISM DAY**

Lok Sabha Speaker Om Birla has extended greetings to all elected representatives on International Day of Parliamentarism and to democratic institutions across the world. In a social media post, Mr Birla said that Parliament is the supreme expression of the people's aspirations, rights, and trust, where ideas are churned, policies are crafted, and the direction of the nation's future is determined. He added that a strong, independent, and accountable parliament alone serves as the true power of democracy and the greatest guardian of citizens' rights. The Lok Sabha Speaker highlighted that, as the parliament of India represents the world's largest democracy and has always powerfully upheld the spirit of the Constitution, democratic traditions, and the glorious legacy of people's representation.

He further said in our country, brimming with diversity, Parliament is a platform for national unity, social harmony, and constitutional values, where the voice of every region, every class, and every citizen finds a place. Mr Birla emphasized that in today's era, the role of parliament is not confined merely to legislative functions, it also bears the crucial responsibility of ensuring governmental accountability, fostering meaningful deliberations on issues of public interest, upholding the dignity of democratic institutions, and striking a balance between citizens' rights and duties. He noted that International Day of Parliamentarism offers us the opportunity to resolve to further strengthen the soul of democracy-dialogue, consensus, accountability, transparency, and constitutional decorum.

**ADITYA/0917 HRS**

**GAURAV DP-I 30.06.2026**

**CHOUHAN - KHET BACHAO**

Union Minister of Agriculture and Farmers' Welfare Shivraj Singh

Chouhan today emphasized that the vision of Viksit Bharat cannot be achieved without developing the agriculture sector. Addressing the closing ceremony of Khet Bachao Abhiyan in Hisar, Haryana, Mr Chouhan said that the government is working on developing a mobile app that will provide information regarding soil, and the amount of fertilizer the soil requires. He urged the farmers to use fertilisers and insecticides in their farms in a balanced manner in order to maintain the health of the soil. He also advised the farmers to adopt the practice of organic farming.

**BYTE - SHIVRAJ SINGH CHOUHAN**

During his address, Mr Chouhan said that the government is exploring ways to manage the impact of less rainfall due to the El Nino effect. He also hailed the farmers of Haryana for their contribution in bringing a revolution in India's agriculture sector and keeping the food grain stocks of the country sufficient.

**<><>VISHNU/SAMARTH/1129 HRS**

**SHUKLA DP-II 30.06.2026**

**OPERATION AMISTAD**

India has intensified its humanitarian outreach in earthquake-hit Venezuela under Operation Amistad, expanding relief efforts with a focus on providing medical assistance and emergency support to those affected by the disaster. The Embassy of India in Caracas, Venezuela, shared an update on social media, saying Operation Amistad has intensified efforts for disaster relief in Venezuela with a healing touch to those affected by the earthquake. Earlier, Indian Army contingent deployed in Venezuela under Operation Amistad established a field hospital to provide urgent medical assistance to people impacted by the devastating earthquake. In a post on X, Ministry of External Affairs spokesperson Randhir Jaiswal said, under Operation Amistad in Venezuela, Army Field Hospital is giving a caring hand to those impacted by the earthquake. On June 28, India dispatched urgent humanitarian assistance to earthquake-hit Venezuela as part of its disaster relief response following a series of powerful earthquakes that caused widespread devastation in the South American nation.

**VISHAL/IANS/0807**

**SHUKLA MP-I 30.06.2026**
**GOVT-SC-STRAY DOGS**

Union Health Ministry has directed all central government departments and institutions to comply with the Supreme Court guidelines on stray dog attacks by today. The directive comes as authorities work to strengthen measures aimed at addressing stray dog attacks, public safety, and compliance with judicial directions. All concerned departments have been asked to ensure that the Supreme Court's guidelines are implemented within the stipulated deadline. The order comes after a Supreme Court ruling last year that aims to make these public spaces safer, especially for children and patients, who use them every day.

**VISHAL/NET/0704**

**SHUKLA MP-I 30.06.2026**

**PETROLEUM - WITHDRAW RESTRICTIONS**

The Government has decided to withdraw the temporary regulatory measures governing the sale and distribution of Petrol and Diesel. The Ministry of Petroleum and Natural Gas said that with effect from 1st July, 2026 the temporary measures will be lifted from Motor Spirit and High Speed Diesel through retail outlets of Public Sector Oil Marketing Companies.

According to the statement, during the period of disruptions arising from the West Asia crisis, the government continued to shield retail consumers from the sharp increase in international fuel prices by maintaining stable retail prices of petrol and diesel. This led to a significant price difference between retail fuel prices and those applicable to bulk consumers. The Ministry said that to address this situation, the temporary regulatory measures, introduced on 12th of this month, prescribed a temporary limit of 200 litres of High Speed Diesel per customer or vehicle per day at retail outlets and required industrial, institutional and commercial consumers. The measures were aimed at preventing black marketing, hoarding and diversion of diesel while ensuring uninterrupted availability of petrol and diesel to retail consumers. Following a review of the supply situation of petroleum products in the country, the Government has concluded that the temporary regulatory measures are no longer

required in the public interest. The temporary measures helped ensure adequate availability of petrol and diesel across the country while safeguarding the interests of retail consumers. Their withdrawal reflects the improvement in the supply situation and the restoration of normal supply arrangements.

**CB/SHIVANG/AMAN/0515**

**GAURAV DP-I 30.06.2026**

**ICG RESCUE OPERATION**

The Indian Coast Guard (ICG) ship Sachet has rescued six fishermen from the distressed Indian Fishing Boat (IFB) Manju Matha in a Maritime Search and Rescue operation off the coast of Mangaluru. In a social media post, the ICG said that all the survivors were rescued using remote-operated lifebuoys, after IFB Manju Matha suffered hull damage and flooding in rough seas yesterday. The ICG added that survivors are being brought to New Mangalore for aid and handover to local authorities.

**<><>VISHNU/SAMARTH/1059 HRS**

**GAURAV DP-II 30.06.2026**

**WORLD LEADERS-PAK AIRSTRIKES**

Several world leaders and the international community have condemned Pakistani military airstrikes in Afghanistan's provinces of Paktia, Paktika and Kunar, which killed and injured civilians, including women and children. The remarks came after Taliban Deputy Spokesman Hamdullah Fitrat said the airstrikes, carried out on the night of June 28, killed 36 civilians and injured 163 others as well as the complete destruction of three residential houses.

Expressing grave concern over the violence, António Guterres, the Secretary-General of the United Nations, called for an immediate end to hostilities and urged all sides to protect civilians. The European Union also called for immediate de-escalation and restraint. It stressed the need to protect civilians and ensure respect for international humanitarian law, saying it must be observed at all times. Earlier yesterday, the Afghan Ministry of Foreign Affairs summoned the Chargé d’Affaires of the Embassy of Pakistan in Kabul and conveyed its strong and unequivocal protest

regarding the violation of Afghanistan’s airspace and the aerial bombardment of civilian homes in Kunar, Paktia, and Paktika provinces.

**NEELAM/IANS/1123 HRS**

**GAURAV DP-I 30.06.2026**

**REV. GREECE- UPI**

**The Eurobank** has launched the UPI-based remittance service for cross-border transfers from Greece to India. The initiative is part of the bank's strategic collaboration with the National Payments Corporation of India (NPCI) International Payments Limited. In a social media post, Commerce and Industry Minister Piyush Goyal said that the inauguration of Services at Eurobank marks another important milestone in the global expansion of India’s digital payment ecosystem. He added that with UPI now live in Greece, eligible customers can transfer money instantly, securely, and seamlessly, with transaction costs reducing drastically to a fraction of conventional transfer costs. Mr Goyal said that the increasing global acceptance and appreciation of UPI reflects the trust in Prime Minister Narendra Modi’s vision of building technology-led solutions that create value beyond borders and deepen partnerships for shared growth and prosperity.

Mr Goyal also met the Chief Executive Officer of Eurobank, Fokion Karavias in Greece. During the meeting, both leaders held discussions on expanding the India-Greece economic partnership and encouraged Greek businesses to invest in India. He also explored avenues for collaboration in manufacturing and infrastructure development in Greece, advancing the shared vision for growth and prosperity.

**<><><> VISHNU/ROHAN/1145 HRS**